ఏప్రెల్ 25, 2014

# ప్రచార డయరీ 25/04/2014

**అరుణ్ జైట్లీ**

(రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు)

నరేంద్ర మోడీ గారు వారనాసి నియోజకవర్గములో అభ్యర్ధిత్వాన్ని నమోదు చేయబోతున్నప్పుడు జన సముద్రం ఆయనతో కలిసి నడిచింది. ఇటువంటి సంఘటన ఇప్పటివరకు చాలా అరుదు. అటువంటి కనీవినీ ఎరుగని జనసందోహం నిర్వహించడముతో సాధించలేము. అది వారు సొంతగా పెంచుకొన్న ఆసక్తి మాత్రమే. మామూలుగా రాజకీయ కార్యకర్తలను ఏదో ఒక వైపు మొగ్గేందుకు పురమాయిస్తారు. కానీ ఎప్పుడయితే జనం వారంతట వారే అంతటి బలాన్ని ప్రదర్శించినప్పుడు, దానిలో కొంత ఐచ్ఛికత ఉండిఉంటుంది.

ప్రధాన మంత్రి స్పష్టముగా కనిపించే మోడీ ప్రభంజనాన్ని చూసికూడా, దేశములో మోడీ ప్రభంజనాన్ని తాను చూడలేదని చెప్పారు. మోడీగారు ఇప్పటికే దేశములో 400కు పైగా మహాసభల్లో ప్రసంగించారు. వాటిలో పాల్గొన్న జనం ముందెన్నడూ చూడని విధముగా ఉన్నది. ఈ ప్రచారములో బీజేపి కార్యకర్తలు, మద్దతునిస్తున్న నియోజకవర్గాల్లో ఉన్న ఉత్తేజం, ఈ ప్రభావానికి అద్దం పడుతున్నది. మోడీ గారు సుపరిపాలన ప్రణాళికను ప్రవేశపెట్టి, కొందరు ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేసినప్పటికీ దానికి కట్టుబడి ఉండడాన్ని చాలాగొప్ప విషయం. ఉత్తర, కేంద్ర, పశ్చిమ భారత రాష్ట్రాల్లో బీజేపికి చాలా మద్దతు కనబడుతున్నది. ఆ ప్రాంతాల్లో మోడీ ప్రభంజనం ఉండడం ఊహించదగినదే. కానీ తూర్పు, దక్షిణ భారత దేశములో కూడా ఇంత ప్రజాదరణను చూరగొనడం బీజేపి ఓటు శాతాన్ని పెంచనున్నది.

మరోవైపు చూస్తే గాంధీ కుటుంబము దిక్కుతోచని స్తితిలో ఉన్నది. ఒక పదవి వీడనున్న ప్రభుత్వం, తమ నాయకులద్వారా, తాము సాధించిన ఫలితాలను ప్రచారం చేయడముపోయి, వ్యతిరేక ప్రచారానికి దిగడం ఇదే మొదటిసారి. ఒక వైపు దేశములో ప్రభుత్వ వ్యతిరేక భావన కాంగ్రెస్ కు వ్యతిరేకముగా ఉంటే, ఇప్పుడు ప్రభుత్వములో ఉన్న వారినే గాంధీ కుటుంబీకులు దుయ్యబడుతున్నారు. ఇలా ప్రభుత్వములో ఉన్న పార్టీ,

ప్రతిపక్షాలను తూలనాడుతూ, తాము చేసిన తప్పులను కప్పిపెట్టుకోవాలని ప్రయత్నించడం చరిత్రలోనే చాలా అరుదు. ఇటువంటి యుక్తి సత్ఫలితాలను ఇవ్వదు. మోడీ ప్రభంజనాన్ని చూడలేకపోవడం డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి హ్రస్వ దృష్టికి నిదర్శనం. లేక ఆయన చూసికూడా ఒప్పుకోలేకున్నారా? ఈ ఎన్నికల్లో రెండు దృక్పదాలు ఉన్నాయి. మొదటిది కాంగ్రెస్/యు.పి.ఎ. లకు వ్యతిరేకముగా ప్రభుత్వ వ్యతిరేక దృక్పదం. దానికి మూలకారణము నాయకత్వ విఫలత. ఈ నాయకత్వ విఫలతే రెండవ దృక్పదం రూపములో ఎన్నికల్లో వెలువడుతున్నది. దేశములో నిరాశచెందిన వారికి మోడీ ఒక ఆశాకిరణముగా నిలిచారు. ఈ రెండు దృక్పదాలూ కలిసి మోడీ దేశానికి ప్రధాన మంత్రి కావాలనే ప్రజల ఆశయాన్ని బలపరుస్తున్నాయి. కాంగ్రెస్ నాయకుల కర్కశమైన మాటలను ప్రజలు నిస్సహాయముగా చూస్తున్నారు. ఇటువంటి పదసరలితో మాత్రమే మోడీ ప్రభంజనాన్ని కొంత వరకైనా ఆపవచ్చని చిదంబరం, సిబల్, తివారీ, ఆనంద్ శర్మ గార్లు అనుకొంటున్నారు.

---

## పంజాబులో మోడీ

నరేంద్ర మోడీ గారు ఈ రోజు పంజాబులో ఐదు మహాసభల్లో ప్రసంగించ నున్నారు. ఆయన ఈ రోజు గుర్దాస్పూర్, హిశియార్పూర్, బటిండా, లూధియానా, అమ్రిత్సర్ పార్లమెంటరీ నియోజక వర్గాల్లో ప్రచారము చేయనున్నారు. పంజాబు ఫలితాలను పూర్తిగా మార్చగలదని ఆశిస్తున్న నరేంద్ర మోడీగారి పర్యటన కోసం ప్రజలు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు.

* * * * *